# కాంగ్రెస్‌కు ఓటేస్తే గోస పడతాం

ఎన్నికల ప్రచారంలో భాగంగా భూపాలపల్లి పట్టణం 30వ వార్డులోని ఓ షాపులో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి



- ఆ పార్టీ నాయకులు పగటి కలలు కంటున్నారు
- అహంకారంతో తప్పుగా మాట్లాడుతున్నారు
- గుడి నిర్మాణ వివరాలను త్వరలోనే వెల్లడిస్తా
- నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు
- భూపాలపల్లిలో గులాబీ జెండా ఎగరడం ఖాయం
- బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, నవంబర్ 6 : కాంగ్రెస్‌కు ఓటేస్తే ఐదేళ్లు గోసపడతామని బీఆర్ఎస్ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం 30వ వార్డు రెడ్డికాలనీలో అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్, స్థానిక కౌన్సిలర్ మాడ కమలా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గండ్ర ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా 30వ వార్డు మహిళలు జయశంకర్ సెంటర్‌వద్ద మంగళహారతులతో గండ్రకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణం అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన ప్రాంతమని, తాను గెలిచిన నాటి నుంచి ప్రజల ఆకాంక్షలు అనుగుణంగా తీర్చిదిద్దానని, తాగునీటి సమస్యను పరిష్కరించానన్నారు. కుగ్రామంగా ఉన్న భూపాలపల్లిని మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడంతో ప్రస్తుతం లక్ష జనాభాతో వాణిజ్య, వ్యాపారాలకు నిలయంగా మారిందన్నారు. భూపాలపల్లిలో రూ.100 కోట్లతో తాగునీటి వసతి కల్పించానని, రూ. 129 కోట్లతో రోడ్ల విస్తరణ చేశానని, అలాగే పట్టణంలో శ్మశాన వాటికలు, డంపింగ్‌యార్డులు ఏర్పాటు చేశానన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ సమస్యతో ప్రజలు బాధపడేవారని, బీఆర్ఎస్ పాలనలో 24 గంటల విద్యుత్ సరఫరా అవుతున్నదన్నారు. పట్టణంలో సెంట్రల్ లైటింగ్‌తో పాటు నాలుగు లేన్ల రోడ్లు వేయించానన్నారు. భూపాలపల్లిలోని 100 పడకల ఆస్పత్రిలో 150 మంది వైద్యులతో అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుతున్నాయన్నారు. నియోజకవర్గంలో చర్చిలు, మసీదులు, హిందూ దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేశానన్నారు. తాను వేంకటేశ్వర స్వామిపై ఉన్న భక్తితో గుడి నిర్మిస్తే ఓర్వలేని కొంతమంది కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. త్వరలోనే వచ్చిన విరాళాలెంత? తాము ఖర్చు చేసింది ఎంత? అనే వివరాలను ఆధారాలతో వెల్లడిస్తానన్నారు. కాంగ్రెస్ నాయకులు అహంకారం, గర్వంతో తప్పుగా మాట్లాడుతున్నారని దుయ్యబటారు. పట్టణ ప్రజలు ఒకసారి తాను చేసిన అభివృద్ధిని చూసి ఆలోచించాలని, మరోసారి తనకు అవకాశం కల్పిస్తే భూపాలపల్లి పట్టణాన్ని ప్రత్యేక ప్రణాళికతో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. పట్టణం నుంచి వర్షపు నీరు, మురికి నీరు సురక్షితంగా వెళ్లడానికి రూ. 105 కోట్లతో ప్రత్యేక డ్రైనేజీలు నిర్మిస్తానని, జిల్లాకు మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాల వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పాటు భూపాలపల్లి అభివృద్ధికి తాను సొంతంగా తయారు చేస్తున్నానని, మరొక్కసారి ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లను గండ్ర వెంకటరమణారెడ్డి అభ్యర్థించారు.



30వ వార్డు జాతీయ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ

కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్దు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్ రెడ్డి, భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్ రెడ్డి, కౌన్సిలర్లు నూనె రాజు, సజ్జనపు స్వామి, టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, ఎస్సీ సెల్ అర్బన్ అధ్యక్షుడు మోకిడ అశోక్, 30వ వార్డు అధ్యక్షుడు చిత్రాంజన్, నాయకులు బీబీ చారి, అల్లూరి కుమార్, బండారి రవి, కరీం, పందిల్ల రమేశ్, యూత్ నాయకులు బుర్ర రాజు, శ్రీకాంత్ పటేల్, వంశీ, గణేశ్, వెంకన్న, శ్రీరామ్, తిరుపతమ్మ, బోడ పద్మ, వాసాల స్వప్న, శారద, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో సకల సౌకర్యాలు

**బూత్‌లో ఈసారి బీఎల్‌వో పేరు.. ఫోన్ నంబర్**

**ఓటింగ్ సమస్యల పరిష్కారానికి అధికారుల చర్యలు**

శాయంపేట, నవంబర్ 6 : శాసనసభ ఎన్నికల కోసం అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. వీటితో పాటు ఈసారి కొత్తగా పోలింగ్ బూత్ వద్ద బీఎల్‌వో పేరు, ఫోన్ నంబర్లను రాయిస్తున్నారు. గతంలో పోలింగ్ కేంద్రం, నియోజకవర్గం నంబర్లు మాత్రమే ఉండేవి. పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు వీలుగా ఈసారి ఒక్కో పోలింగ్ కేంద్రాన్ని ఒక బీఎల్‌వోకు అప్పగించి వారి పేరు, ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచుతున్నారు. అలాగే అన్ని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు ఉండేలా చూస్తున్నారు. వికలాంగులు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపు నిర్మిస్తున్నారు. దెబ్బతిన్న వాటికి మరమ్మతులు చేస్తున్నారు. ప్రతి ఓటరు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఓటును వినియోగించుకునేలా సౌకర్యాలను కల్పిస్తున్నామని అధికారులు తెలిపారు.




పోలింగ్ కేంద్రం వద్ద రాసిన బీఎల్‌వో పేరు, ఫోన్ నంబర్



టేకుమట్ల : ప్రచారంలో ప్రియాంకరెడ్డి, వైశాలి బీఆర్ఎస్ నాయకులు



శాయంపేట : మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## అండగా ఉండే గండ్రను ఆదరించాలి

- భారీ మెజార్టీతో ప్రజలు మరోసారి గెలిపించాలి
- కూతురు ప్రియాంక రెడ్డి, కోడలు వైశాలి అభ్యర్థన
- ఊరూరా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం
- అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరణ

టేకుమట్ల, నవంబర్ 6 : ప్రజా సేవే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు అండగా ఉండే భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని ఆదరించి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కూతురు ప్రియాంకరెడ్డి, కోడలు వైశాలి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం టేకుమట్ల, అంకుషాపూర్, సోమనపల్లి గ్రామాల్లో వారు బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవి, తిరుపతి, మహిళా అధ్యక్షురాలు నల్ల సునీతరెడ్డి, సర్పంచ్‌లు పోలాల సరోత్తంరెడ్డి, పండుగ శ్రీను, ఉద్దమారి మహేశ్, ఐలయ్య, ఆది రఘు, బొడ్డు సదానందం, రామారావు, వెంకటేశ్వర్‌రెడ్డి, మొగిలి, సరోత్తంరెడ్డి, నరేశ్, స్వామి, పైడి, కుమార్, రాజు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

**శాయంపేటలో..**

శాయంపేట : మండల కేంద్రంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కేసీఆర్ సర్కారు చేసిన అభివృద్ధిని, మ్యానిఫెస్టోను నాయకులు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారెపల్లి నందం, ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, మాజీ ఎంపీటీసీ చింతల భాస్కర్, చేనేత సహకార సంఘం డైరెక్టర్ దాసరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ 23వ వార్డు అధ్యక్షుడిగా నాగరాజు

కృష్ణకాలనీ, నవంబర్ 6 : భూపాలపల్లి మున్సిపాలిటీ 23వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడిగా పెసరు నాగరాజును నియమించినట్లు అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పెసరు నాగరాజు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం సైనికుడిలా పని చేస్తానన్నారు. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా నియమించిన గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, సహకరించిన కటకం జనార్దన్, స్థానిక కౌన్సిలర్ మేకల రజితా మల్లేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ నూనె రాజు పటేల్, బీఆర్ఎస్ నాయకులు సెగ్గం సిద్ధు తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న కటకం జనార్దన్